నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఆదిలాబాద్
మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్
బుధవారం 26 నవంబర్ 2025 పేజీలు 06





వడ్డీలేని రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకొని

# ఆర్థికంగా వృద్ధి చెందాలి

**- ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్**

**ఆదిలాబాద్ ,నవంబర్25,సూర్య మేజర్ న్యూస్ :**
ప్రభుత్వ వడ్డీలేని రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ పిలుపునిచ్చారు.

మిగితా...2లో






మహిళల అభివృద్ధి

# సమాజ అభివృద్ధి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**
మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే సమాజం అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వడ్డీ లేని రుణాల పంపిణీ పథకంలో భాగంగా మంగళవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాష్, మండలాల తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో కలిసి లబ్ధిదారులకు వడ్డీ లేని రుణాల చెక్కులను అందజేశారు.

ప్రజల రక్షణతో పాటు

# ప్రజాహితం

**- దుప్పట్లు పంపిణీ, కంటి శిబిరం**
**- మారుమూల ప్రజల కోసం**
**పోలీసులు మీకోసం కార్యక్రమం**



**చెన్నూర్,నవంబర్ 25,సూర్య మేజర్ న్యూస్ :**
రామగుండం కమీషనర్ అంబర్ కిషోర్ ఝా మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్ ఆదేశానుసరం జైపూర్ సబ్ డివిజన్ ఏసీపీ ఆరె వెంకటేశ్వర్ పర్యవేక్షణలో "పోలీసులు మీకోసం" కార్యక్రమంలో భాగంగా చెన్నూర్ రూరల్‌లోని నీల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు, వృద్ధులకు దుప్పట్లు పంపిణి చేయడం జరిగింది. మంచిర్యాల పవన్ ఆప్టికల్స్, కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో కంటి డాక్టర్ పర్యవేక్షణలో దాదాపు 150 మంది వృద్ధులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. 64 మందికి కంటి శస్త్ర చికత్స చేయుటకు ఏర్పాటు చేయడం జరిగినది. ఈ నేత్ర వైద్య శిబిరం నందు మంచిర్యాల డీసీపీ ముఖ్య అతిధిగా విచ్చేసి మారుమూల గ్రామాలలో వైద్య సదుపాయాలు లేని వృద్దుల సహాయార్థం పోలీసుల ఆధ్వర్యంలో ఉచితంగా నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేసి వారికి శస్త్ర చికత్సలు ( మిగితా...3లో )

బొగ్గు గని జేఏసీ నాయకుల

# నిరసన కార్యక్రమాలు



**శ్రీరాంపూర్ ,సూర్య మేజర్ న్యూస్ :**
కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు 29 కార్మిక చట్టాలను తొలగించి 4 చట్ట స్వభావం లేని కోడులుగా మార్చడాన్ని సింగరేణి కార్మిక సంఘాలన్నీ వ్యతిరేకిస్తున్నాయి. (మిగితా. 2లో)

పోలీసు స్టేషన్‌ను

# తనిఖీ చేసిన ఎస్పీ

**- సమాజ భద్రతలో నేర నియంత్రణ ముఖ్యమైనది - విధులలో చురుకుతనం, నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన పాటించాలి - పోలీస్ యూనిఫామ్ సమాజంలో గౌరవ ప్రతిష్టలు పెంచుతుంది - ఓపెన్ డ్రింకింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, గంజాయి, అసాంఘిక కార్యకలాపాలు లేకుండా పటిష్ట చర్యలు చేపట్టాలి - దొంగతనాలు, ఆర్థిక నేరాలు జరగకుండా, రాయితీ బియ్యం తరలకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలి- ఎస్పీ అఖిల్ మహాజన్**



**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**
ప్రజలలో పోలీసు కీర్తి ప్రతిష్టలు పెంచే విధంగా విధులు నిర్వహణ చేపట్టాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. వార్షిక తనిఖీలలో భాగంగా ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ను జిల్లా ఎస్పీ తనిఖీ నిర్వహించడం జరిగింది. మొదటగా పూల మొక్కతో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి మరియు వన్ టౌన్ సిఐ బి సునీల్ కుమార్ జిల్లా ఎస్పీ ని సాదరంగా ఆహ్వానించారు. పరిసరాలను పరిశీలించి పరిశుభ్రతతో ఉంచుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న వాహనాలను పరిశీలించి వాటి స్థితిగతులపై విచారించారు. రిసెప్షన్ సెంటర్కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ వార్డు పోలీస్ ఆఫీసర్ కు కేటాయించి విచారణ చేపట్టాలన్నారు. పట్టణంలో వార్డు పోలీస్ ఆఫీసర్ ప్రతిరోజు సంచరిస్తూ అసాంఘిక కార్యకలాపాల సమాచారాన్ని రాబట్టాలన్నారు. పోలీస్ స్టేషన్కు వచ్చే బాధ్యతల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, బాధితులకు తగ్గ న్యాయం చేయాలన్నారు. పోలీస్ స్టేషన్ సిబ్బందిచే పరేడ్ నిర్వర్తించి పరేడ్ ద్వారా శారీరక మానసిక దృఢత్వం లభిస్తుందన్నారు. పోలీస్ స్టేషన్లో లో ఉన్న శివాలయం వద్ద పూజ కార్యక్రమాలు నిర్వహించారు. సిబ్బందితో మాట్లాడుతూ విధులలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని తెలిపారు. ( మిగితా..2లో )

ప్రతి మహిళకు చీర అందించడమే

# ప్రభుత్వ లక్ష్యం

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**



**ఆసిఫాబాద్ ప్రతినిధి,**
**సూర్య మేజర్ న్యూస్ :**
జిల్లాలోని ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే తెలిపారు. జిల్లా కేంద్రంలోని వడ్డేపల్లి గార్డెన్ లో గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి దత్తరావు అధ్యక్షతన నిర్వహించిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి మహిళకు చీర అందించే లక్ష్యంతో లక్ష 11 వేల చీరలు పంపిణీకి సిద్ధమైనట్లు తెలిపారు. రెండు రోజుల్లో చీరల పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. మహిళా శక్తి ఎంతో గొప్పదని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాల సభ్యుల ఆర్థిక ఎదుగుదల కోసం పెట్రోల్ బంకు, ఆర్టీసీ బస్సు, క్యాంటీన్లు, సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటు, వడ్డీ లేని రుణాలు లాంటి పథకాలను అమలు చేస్తుందన్నారు. ( మిగితా...2లో )



# మహిళల అభివృద్ధి - సమాజ అభివృద్ధి - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మొదటి పేజీ తరువాయి..**



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల అభివృద్ధి లక్ష్యంగా అనేక పథకాలను అమలు చేస్తుందని, ఇందులో భాగంగా మహిళల ఆర్థిక అభివృద్ధికి వడ్డీ లేని రుణాలను అందిస్తుందని తెలిపారు. మహిళలకు అధిక ప్రాధాన్యతనిస్తూ ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళను కుటుంబ పెద్దగా గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా కోళ్ళ పెంపకం, డైరీ ఫార్మ్, క్యాంటీన్ ఇతర వ్యాపార రంగాలలో మహిళలను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో స్వయం సహాయక సంఘాలను భాగస్వామ్యం చేయడం జరిగిందని, మందమర్రి మండలంలో పెట్రోల్ బంక్ ఏర్పాటుతో పాటు మిగతా ప్రాంతాలలో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, దండేపల్లి మండలంలో మహిళల నిర్వహణలో సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని, మంచిర్యాల నియోజకవర్గ పరిధిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఐకెపి ఆధ్వర్యంలో మహిళలకు కేటాయించడం జరిగిందని తెలిపారు. అనంతరం మంచిర్యాల నియోజకవర్గంలోని 1 వేయి 618 స్వయం సహాయక సంఘాలకు 1 కోటి 43 లక్షల 61 వేల రూపాయల వడ్డీ లేని రుణాల పంపిణీ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, మహిళా సమాఖ్య ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, మహిళలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బొగ్గు గని జేపీసీ నాయకుల నిరసన కార్యక్రమాలు


**మొదటి పేజీ తరువాయి...**

మంగళవారం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో తలపెట్టిన నిరసన కార్యక్రమంలో జేపీసీ నాయకులను కలుపుకొని అన్ని గనుల పైన డిపార్ట్మెంట్ల పైన నల్ల జెండాలతో నల్ల బ్యాడ్జిలు పెడుతూ నిరసన తెలుపుతూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నల్ల కార్మిక చట్టాల ప్రతులను కార్మికుల సమక్షంలో దగ్నం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్పి -3 మైన్ నుండి తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి బ్రాంచ్ సెక్రటరీ సాదుల భాస్కర్, ఏరియా జాయింట్ సెక్రెటరీ వినయ్, మైన్ పిట్ సెక్రెటరీ వెంకట్ రెడ్డి, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ నరేష్, ఎస్ఆర్పి ఓసిపి నుండి ఏరియా వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్, ఏరియా జాయింట్ సెక్రెటరీ రామగిరి సంపత్, పవన్, బుర్ర శ్రీనివాస్, అసిస్టెంట్ పిట్ సెక్రెటరీ జంగమ్ రమేష్, ఆర్కే న్యూటెక్ మైన్ నుండి సెంట్రల్ కమిటీ నాయకులు ఎండి. లాల, బ్రాంచ్ సెక్రెటరీ వెంగల కుమారస్వామి, పిట్ సెక్రటరీ జైపాల్ రెడ్డి, శంకర్ నాయక్, రవి ఆర్కె 5 మైన్ నుండి సెంట్రల్ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పొగాకు రమేష్, పిట్ సెక్రటరీ రవి, చారి, మల్లేష్, ఆర్కె7 మైన్ నుండి సెంట్రల్ జాయింట్ సెక్రెటరీ పానుగంటి సత్తయ్య, బ్రాంచ్ ఆర్గనైజింగ్ సెక్రటరీలు మల్లికార్జున్, రవి, పిట్ సెక్రటరీ రాజు నాయక్, అసిస్టెంట్ పిట్ సెక్రెటరీ పాదం శీను, ఎస్ఆర్పి -1 మైన్ నుండి బ్రాంచ్ జాయింట్ సెక్రెటరీ తిరుపతిరావు, ఏరియా సోషల్ మీడియా ఇన్చార్జ్ అన్వేష్, పిట్ సెక్రటరీ కురుమ వికాస్, రాజేశం ఇందారం అంకె 1ఎ & ఒసీపీ నుండి సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ అన్వేష్ రెడ్డి, బ్రాంచ్ సెక్రటరీ గొర్ల సంతోష్, ఫిట్ సెక్రటరీ గడ్డం మల్లయ్య, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ రామారావు, సతీష్ సి హెచ్ పీ నుండి బ్రాంచ్ సెక్రటరీ బుస రమేష్, అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ లక్ష్మణ్, చారి, ఇతర సంఘాల నాయకులు, కార్మికులుతదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**కాసిపేట, నవంబర్ 25, సూర్య మేజర్ న్యూస్ :**

కాసిపేట మండలంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. మొత్తం 176500 రూపాయల విలువగల చెక్కులను



లబ్ధిదారులకు అందజేసినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్ తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రాజమౌళి, జనార్దన్ రెడ్డి, గోలేటి స్వామి, రేషవేని బాపు, దుర్గం ప్రవీణ్ చిలుకయ్య, పౌలు, షారుక్, అక్కిపెల్లి రాజేష్, కాటిక శంకరయ్య, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## లోతొర్రే లో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

**జన్నారం, నవంబర్ 25, సూర్య మేజర్ న్యూస్ :** జన్నారం మండలం లోతొర్రే గ్రామంలో మంగళవారం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ఈ ప్రజా పాలన ప్రభుత్వ ఉద్దేశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రమేష్, సీసీ సునీత, ఖానాపూర్ నియోజక వర్గం యువజన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ మందాడి నానేశ్వర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుర్సెంగ జగదీష్, కుర్సెంగ శంభా రావు, రాయిసిడం జ్యోతి, మందాడి బహదూర్ షా, కుర్సెంగ భగవంత్ రావు, వివో సత్యం, వివోఏ మహిళ సంఘాలు పాల్గొన్నారు.

పోలీసు స్టేషన్ ను

# తనిఖీ చేసిన ఎస్పీ

**- సమాజ భద్రతలో నేర నియంత్రణ ముఖ్యమైనది.**
**- విధులలో చురుకుతనం, నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన పాటించాలి - పోలీస్ యూనిఫామ్ సమాజంలో గౌరవ ప్రతిష్టలు పెంచుతుంది - ఓపెన్ డ్రింకింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, గంజాయి, అసాంఘిక కార్యకలాపాలు లేకుండా పటిష్ట చర్యలు చేపట్టాలి - దొంగతనాలు, ఆర్థిక నేరాలు జరగకుండా, రాయితీ బియ్యం తరలకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలి - ఎస్పీ అఖిల్ మహాజన్**

**మొదటి పేజీ తరువాయి...**

ప్రజలతో నీతి నిజాయితీతో నడుచుకోవాలని, విధులలో సమయపాలన, క్రమశిక్షణ ను అలవర్చుకోవాలని, పై అధికారి ఆదేశించిన ఆదేశాలను తుచా - తప్పకుండా పాటించాలని తెలిపారు. పట్టణంలో రాత్రి సమయాలలో ఓపెన్



డ్రింకింగ్ డ్రంక్ అండ్ డ్రైవ్ జరగకుండా పటిష్టమైన చర్యలను తీసుకోవాలన్నారు. గంజాయి లభ్యం కాకుండా, గంజాయి రహిత జిల్లా ను సృష్టించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. గంజాయి పండించిన సేవించిన రవాణా చేసిన వ్యాపారం చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటూనే ఉండాలన్నారు. వర్టికల్ విధానం ద్వారా ఎవరికి కేటాయించిన విధులు వారు సక్రమంగా నిర్వర్తించాలన్నారు. పోలీసు పరువు ప్రతిష్టలకు భంగం వాటిల్లకుండా వీధుల నిర్వర్తన ఉండాలని, పోలీసు ను కించపరిచే విధంగా ప్రవర్తించిన వారిపై కఠినంగా వ్యవహరించాలన్నారు. రౌడీలను సస్పెక్ట్ లను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ, వారి కదలికలను కట్టడి చేస్తూ ఉండాలన్నారు. న్యాయస్థానం నందు నేరస్తులకు శిక్షలు పడినప్పుడు, సమాజం మంచి ప్రవర్తన కై అడుగులు పడతాయన్నారు. పోలీస్ స్టేషన్లో నమోదైన కేసుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి కేసు పూర్వపరాలు దర్యాప్తు పరిశోధన పై వివరాలను సమీక్షించారు. ఎలాంటి పెండెన్సీ లేకుండా దర్యాప్తు చేసి నేరస్తులకు శిక్షలు పడే విధంగా విచారణ చేపట్టాలన్నారు. విధులను ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి నగదు రివార్డులను ప్రశంస పత్రాలను అందజేసి ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. గస్తీ నిర్వహిస్తున్న సమయంలో దొంగలను పట్టుకుంటూ, ఆర్థిక నేరాల అరికట్టడంలో డైల్ హండ్రెడ్ మరియు పెట్రో కార్ సిబ్బంది చురుకుగా విధులను నిర్వర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, సీఐ బి సునీల్ కుమార్, ఎస్సైలు నాగనాథ్, అశోక్, రమ్య, ఇసాక్ అలీ, హరుణ్ అలీ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వడ్డీలేని రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకొని

# ఆర్థికంగా వృద్ధి చెందాలి

**- ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్**

**మొదటి పేజీ తరువాయి...**

మంగళవారం ఆదిలాబాద్ రూరల్ ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జి) మహిళలకు వడ్డీలేని రుణాల పంపిణీ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్‌లతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహిళలను వ్యాపారాల వైపు దారితీసి కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు అందిస్తున్నదని తెలిపారు. జిల్లాకు కేటాయించిన 3.03 కోట్ల విలువైన రుణాలకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. రుణాలను వ్యక్తిగత అవసరాల కోసం కాకుండా వ్యాపారం కోసం వినియోగించాలని సంఘాలకు సూచించారు. ఎస్‌హెచ్‌జిలను దత్తత తీసుకుని వ్యాపారాభివృద్ధికి మార్గనిర్దేశం చేస్తానని ఆయన పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ శ్యామలాదేవి మాట్లాడుతూ, కుటుంబం, సమాజం అభివృద్ధి మహిళ ఆర్థిక స్థితిపై ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. ఎస్‌హెచ్‌జి మహిళలు బస్సులు, పెట్రోల్ పంపులు వంటి రంగాల్లో కూడా యజమానులు అయ్యే అవకాశాలను రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. మహిళలు ప్రతి రంగంలో రాణించాలని, పొదుపు అలవాటు పెంపొందించుకోవాలని అదనపు కలెక్టర్ రాజేశ్వర్ సూచించారు. అనంతరం ఎమ్మెల్యే, అధికారులు కలిసి 3.03 కోట్ల విలువైన వడ్డీ లేని రుణాల చెక్కులను మహిళా సంఘాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఓ రవీందర్, ఎంపీడీవో వంశీ కృష్ణ, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి మహిళకు చీర అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**మొదటి పేజీ తరువాయి...**


రానున్న రోజుల్లో నిర్ణయాధికారం ఉండే మహిళలను సిద్ధం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు మూడు విడతల్లో ఆరు కోట్ల రూపాయలు వడ్డీ లేని బ్యాంకు రుణాలు మంజూరు చేయగా, మూడో విడతలో రెండు కోట్ల 70 లక్షల రూపాయలు అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లా సమైక్య



భవనం కూడా నిర్మాణ దశలో ఉందని త్వరలోనే పూర్తయి అందుబాటులోకి వస్తుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల సభ్యులు రుణాల తిరిగి చెల్లింపులు ఆదర్శంగా నిలుస్తున్నారని జిల్లాలో 98 శాతం తిరిగి చెల్లింపు జరగడమే దీనికి నిదర్శనం అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ చీరలు వృధా చేయకుండా ఉపయోగించుకోవాలన్నారు. స్వయం సహాయక సంఘాలలో 16 నుండి 18 సంవత్సరాల కిశోర బాలికలను కూడా చేర్చుకోవడానికి తీసుకున్న నిర్ణయం హర్షించదగ్గదన్నారు. అనంతరం మహిళా సంఘాల సభ్యులకు చీరల పంపిణీ తో పాటు, రెండు కోట్ల 70 లక్షల విలువ గల వడ్డీ లేని రుణాలు చెక్కు, 26 కోట్ల 53 లక్షల బ్యాంకు లింకేజీ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్విండో చైర్మన్ అలీబిన్ అహ్మద్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ప్రమీల, గౌరవాధ్యక్షురాలు శ్రీదేవి, డిపిఎం యాదగిరి ఇతర సిబ్బంది లబ్ధిదారులు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరల పంపిణీ

**చింతలమానేపల్లి,నవంబర్ 25, సూర్య మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పేరుతో మహిళా స్వయం సహాయక సంఘాలలోని అక్క-చెల్లెలకు -మీ రేంవతన్న కానుక ద్వారా మహిళలకు చీరలు పలు గ్రామాల్లో మహిళా సంఘాల ఆడపడుచులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఎస్ దేవయ్య మార్కెట్ కమిటీ చైర్మన్, సుధాకర్ రెడ్డి ఎంపీడీవో, డిటి దౌలత్ రావు, ఏపిఎం మోహన్లాల్ , తిరుపతి సిసి, వివో ఓ బి ఎస్, వివో ఏలు, మహిళా సంఘాల నాయకులు, మహిళలు పాల్గొన్నారు.



## వాంకిడి లో సమతా సైనిక్ దళ్ ఆవిర్భావ దినోత్సవం

**వాంకిడి నవంబర్ 25,సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో బుధవారం సమతా సైనిక్



దళ్ 98వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. 1927 నవంబర్ 25న డా.బాబాసాహెబ్ అంబేద్కర్ సమాజ రక్షణ, కుల వ్యవస్థ నిర్మూలన లక్ష్యంగా సమతా సైనిక్ దళ్‌ను స్థాపించారని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్ తెలిపారు. అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాటం చేస్తూ సంస్థ 98 ఏళ్లు పూర్తి చేసుకుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ మండల అధ్యక్షులు దుర్గం దుర్గాజీ, గౌరవ అధ్యక్షులు జయరాం ఉప్రే, ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, కార్యదర్శి రోషన్ ఉప్రే, సమాజ్ అధ్యక్షులు రాజేశ్వర్ ఉప్రే, ఉపాసకులు తిరుపతి, మనోజ్, అన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు నస్పూర్‌లో జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన

**నస్పూర్, నవంబర్ 25, సూర్య మేజర్ న్యూస్:**

జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన నవంబర్ 26 నుంచి 28 వరకు నస్పూర్‌లోని ఆక్స్ఫర్డ్ స్కూల్లో నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్యాధికారి ఎస్ యాదయ్య తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో వినూత్న ఆలోచనలతో,అనేక సమస్యలకు పరిష్కారాలు చూపేలా,విద్యార్థులను ప్రోత్సహిస్తూ, బాల శాస్త్రవేత్తలను తయారు చేయాలని ఉద్దేశంతో,వైజ్ఞానిక ప్రదర్శన జరుగుతుందని అన్నారు.విద్యాశాఖ ఆధ్వర్యంలో మొత్తం 18 కమిటీలు ఏర్పాటు చేయడమైనదని అన్నారు. ఒక ప్రాజెక్టుతో ఒకే విద్యార్థికి అనుమతి అనుమతి ఉంటుందని,రెజిస్ట్రేషన్ సమయంలో విద్యార్థులను కేటాయించిన రూంలో, కేటాయించిన స్థలంలోనే ప్రాజెక్ట్‌ను ప్రదర్శించాలి అని అన్నారు.థర్మకోల్,ప్లాస్టిక్ వంటి వాటి బదులుగా పర్యావరణహితమైన పదార్థాలను ఉపయోగించాలని,ఎగ్జిబిషన్ సమయంలో మూడు రోజులపాటు పాల్గొను వారికి భోజన వసతి కూడా కల్పించబడుతుందని అన్నారు. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని అన్నారు.

## నంబర్ ప్లేట్ లేని వాహనాలు నడిపితే
## కఠిన చర్యలు తీసుకుంటాం



**ఆసిఫాబాద్ సూర్య మేజర్ న్యూస్ :** నంబర్ ప్లేట్లు లేని వాహనాలను నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆసిఫాబాద్ సిఐ బాలాజీ వరప్రసాద్ అన్నారు. మంగళవారం పట్టణంలోని పోలీస్ స్టేషన్లో మాట్లాడుతూ పట్టణంలో ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్, రాంగ్ రూట్లో నడపవద్దని అలా ఎవరైనా నియమనిబంధనలకు ఉల్లంఘించిన శాఖ పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. పట్టణంలో ప్రతినిత్యం పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు ఈ తనిఖీలలో భాగంగానే నెంబర్ లేని వాహనాలను గుర్తించినట్లు ఆయన తెలిపారు.

## సిరికొండ మండల సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి

**సిరికొండ, నవంబర్ 25, సూర్య మేజర్ న్యూస్**

సిరికొండ మండలంలోని వివిధ సమస్యలను ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ దృష్టికి తీసుకెళ్లినట్లు ఆదివాసి విద్యార్థి సంఘం మండల అధ్యక్షుడు పెందోర్ మహేందర్ తెలిపారు. మంగళవారం ఎమ్మెల్యేను కలిసిన ఆయన మండల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, అభివృద్ధి పనుల ఆలస్యంపై వివరంగా నివేదించారు. మండల అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టాలని కోరినట్లు ఆయన వెల్లడించారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.




# మహిళల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుంది



**- బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్**

**బెల్లంపల్లి,నవంబర్ 25, సూర్య మేజర్ న్యూస్ :** మహిళల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ అన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వడ్డీ లేని రుణాల పంపిణీలో భాగంగా మంగళవారం జిల్లాలోని బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్, మండలాల తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో కలిసి లబ్ధిదారులకు వడ్డీ లేని రుణాల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల సంక్షేమం, అభివృద్ధి కొరకు అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. మహిళల ఉన్నతి – తెలంగాణ ప్రగతి నినాదంతో వ్యాపార రంగంలో మహిళలను ప్రోత్సహిస్తూ వ్యాపారాల నిర్వహణకు అవసరమైన ఆర్థిక తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా వడ్డీ లేని రుణాల పంపిణీ





కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా, ఆరోగ్యంగా బలంగా ఉండాలని, ప్రభుత్వం మహిళల అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.

బెల్లంపల్లి శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులను చేయాలని ఉద్దేశంతో మహిళ ఆర్థిక ప్రగతిని ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా మహిళల ఆర్థిక అభివృద్ధికి వడ్డీ లేని రుణాలను అందిస్తుందని తెలిపారు. మహిళలకు అధిక ప్రాధాన్యతనిస్తూ ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళను కుటుంబ పెద్దగా గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా కోళ్ళ పెంపకం, డైరీ ఫార్మ్, క్యాంటీన్ ఇతర వ్యాపార రంగాలలో మహిళలను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో స్వయం సహాయక సంఘాలను భాగస్వామ్యం చేయడం జరిగిందని, మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.అనంతరం బెల్లంపల్లి నియోజకవర్గ పరిధిలోని 2 వేల 671 స్వయం సహాయక సంఘాలకు 2 కోట్ల 31 లక్షల 12 వేల రూపాయల వడ్డీ లేని రుణాల పంపిణీ చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, మహిళా సమాఖ్య ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, మహిళలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలి

**ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఇంచార్జ్ యువరాజ్ మర్మాట్**

**ఉట్నూర్, సూర్య మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలని ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఇంచార్జ్ యువరాజ్ మర్మాట్ అన్నారు. మంగళవారం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలంలోని గిరిజన ఆశ్రమ పాఠశాల లక్కటిపేట మరియు



గిరిజన ఆశ్రమ పాఠశాల ఏందా ను సందర్శించి రిజిస్టర్లు, తరగతిగదులు, ఆశ్రమ పాఠశాలలను మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ విద్యారంగ బలోపేతం దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రతి రోజు మెనూ ప్రకారం పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని, విద్యార్థులకు అవసరమైన ఐరన్, సి విటమిన్ టాబ్లెట్లను అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని తెలిపారు. దోమల వలన వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, వసతి గృహ పరిసరాలలో నిత్యం పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. చలి తీవ్రత ఎక్కువ ఉండడం వలన విద్యార్థులకు ఉదయం స్నానానికి వేడి నీళ్లు అందుబాటులో ఉండే విధంగా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు, ప్రతిరోజు వంటశాల, స్టోర్ రూమ్, త్రాగునీరు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం తప్పనిసరిగా రావాలని ఉపాధ్యాయులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల రక్షణతో పాటు ప్రజాహితం

**- దుప్పట్లు పంపిణీ, కంటి శిబిరం**
**- మారుమూల ప్రజల కోసం పోలీసులు మీకోసం కార్యక్రమం**

**మొదటి పేజీ తరువాయి...**



చేయించి వారికి పోలీసులు అండగా ఉన్నారనే భరోసా కల్పించడమే గాక సమాజ శ్రేయస్సు కొరకు పోలీసులు ఎల్లప్పుడూ తమ వంతు భాధ్యతలు నిర్వర్తిస్తూనే ఉంటారని, గతంలో నీల్వాయి కోటపల్లి పరిధిలో దాదాపు 150 మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్స చేయించడం జరిగిందని తెలియజేసినారు. మారుమూల గ్రామ ప్రజల శ్రేయస్సు కొరకు రామగుండం పోలీసులు ఎప్పుడు చేదోడు వాదోడుగా ముందుంటారని పేర్కొన్నారు. ఒకప్పుడు ఈ ప్రాంతం మావోయిస్టు ప్రభావిత ప్రాంతంగా వుండేదని, ఇప్పుడు ప్రజలు ప్రశాంతమైన జీవనం కొనసాగిస్తున్నారని అందుకు ప్రజలతో పోలీసుల సత్సంబంధాలే అందుకు నిదర్శనమని పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో డీసీపీ,మంచిర్యాల ఏసీపీల చేతుల మీదుగా 150 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగినది, అనంతరం ప్రజలతో కలిసి భోజనం చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో చెన్నూర్ రూరల్ సీఐ బన్సీలాల్, నీల్వాయి మరియు కోటపల్లి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా నేడు జరిగే దేశవ్యాప్త నిరసనను విజయవంతం చేయండి

**- అంబాల ఓదెలు**

**కాగజ్నగర్, నవంబర్ 25, సూర్య మేజర్ న్యూస్:** లేబర్ కోడ్‌ల అమలును వెంటనే నిలిపివేయాలి, నవంబర్ 26న జరుగు దేశవ్యాపిత నిరసన కార్యక్రమంలో పాల్గొనండి. అంబాల ఓదేలు బిఆర్ఎస్ ట్రేడ్ యూనియన్ విభాగం కొమరం భీమ్ జిల్లా అధ్యక్షులు. దేశ స్వాతంత్రానికి పూర్వం నుండే కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను, 4 లేబర్ కోడ్ లు గామార్చి పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తున్న బిజెపి మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చర్యలను ఖండించాలని సిర్పూర్ పేపర్ మిల్ ఎంప్లాయిస్ యూనియన్ రిజిస్టర్ నెంబర్ ఈ 966 ఉపాధ్యక్షులు గోకర్ల కన్నయ్య తో కలిసి మంగళవారం కాగజ్ నగర్ లో విలేకరుల సమావేశంలో ప్రజాస్వామ్య వాదులను ఉద్దేశించి మాట్లాడిన ఓదేలు 2019లోనే పార్లమెంటులో చట్టం చేసిన నరేంద్ర మోడీ లేబర్ కోడుల అమలును కార్మికుల పోరాట ఫలితంగా వాయిదా వేస్తూ వస్తున్నాడు. బీహార్ ఎన్నికల ఫలితాలు అనుకూలంగా వెలువడిన వెంటనే నవంబర్ 21న మళ్లీ ఆగ మేఘాల మీద అమలు చేయుటకు పూనుకోవడం దుర్మార్గమని అన్నారు. లేబర్ కోడ్ల కు వ్యతిరేకంగా ఇప్పటికే ఐదు దేశ వ్యాపిత



సమ్మెలు, జరుగాయని కార్మిక వర్గము సంఘటితంగా అనేక పోరాటాలు చేసిందని అన్నారు. కార్మికులకు మరిన్ని హక్కులు సౌకర్యాలు కల్పించుటకే లేబర్ కోడ్ లను తీసుకొచ్చామని నమ్మబల్కుచున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం, రోజుకు ఎనిమిది గంటల పనిని 12 గంటలు చేయటం, ఫిక్స్ టర్మ్ ఎంప్లాయిమెంట్ తీసుకు రావటం, ఏ ఫ్యాక్టరీలైనా ఏడుగురితో యూనియన్ ఏర్పాటు చేసుకునే హక్కును 100 మంది లేదా 10 శాతం ఉండాలనటం కార్మికుల మేలు కోరే చట్టాలు చేశారా ?అని ప్రశ్నించారు. ఒకవైపు కార్మికులు దేశవ్యాప్తంగా లేబర్ కోడ్ లను రద్దు చేయాలని పోరాడుతుంటే మరోవైపు అదానీ, అంబానీలు హర్షం వ్యక్తం చేస్తున్నారని దీని అర్థం ఏమిటో నరేంద్ర మోడీ చెప్పాలని అన్నారు. ఇప్పటికైనా కార్మిక వర్గం కన్నెర్ర చేయకముందే వెంటనే లేబర్ కోడ్‌ల అమలు నిలిపివేయాలని ఓదెలు డిమాండ్ చేశారు. 26న జరిగే దేశవ్యాప్త నిరసన కార్యక్రమంలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కార్మికులకు విజ్ఞప్తి చేశారు.

### వరి కొనుగోలు కేంద్రాలను
## పరిశీలించిన తహసీల్దార్ జి తిరుపతి

**పెంచికల్ పేట్, నవంబర్ 25,సూర్య మేజర్ న్యూస్**

పెంచికల్ పేట్ మండలంలోని ఎల్కపల్లి, ఎల్లూర్, కొండపల్లి వరి కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ జి తిరుపతి మంగళవారం పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ కొనసాగించాలని, ధాన్యం తేమ శాతం, బరువు, రవాణా వంటి అంశాల గురుంచి మాట్లాడుతూ, రైతుల ధాన్యం కొలతలో పారదర్శకత



కాపాడాలని, ప్రతి కేంద్రంలో తూక యంత్రాలు సరిగ్గా పనిచేస్తున్నాయో అధికారులు నిర్ధారించుకోవాలని సూచించారు. వరి సేకరణలో ఆలస్యం తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.రైతులు తమ ధాన్యాన్ని సమయానికి కేంద్రాలకు తెచ్చి ప్రభుత్వ మద్దతు ధర ప్రయోజనం పొందాలని ఆయన అభ్యర్థించారు. ఈ కార్యక్రమం లో ఆర్ ఐ రాజేష్, ఏపిఎం అశోక్ మరియు ఐకెపి సిబ్బంది, తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు
## ఊరి బిడ్డగా అందరికీ అండగా ఉంటా న్యాయం చేస్తా
### -ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**నేరడిగొండ నవంబర్ 25 సూర్య మేజర్ న్యూస్.**

మండలంలోని రాజుర గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ అలాగే ఇందరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరైనారు. అలాగే 54 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేశారు. అలాగే మండల మహిళా సంఘాలకు 3,03,00,000/ల వడ్డీ లేని రుణాలు చెక్కును మహిళా సంఘాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు వచ్చేలా కృషి చేస్తానని తెలియజేశారు. ఊరి బిడ్డగా అందరికీ అండగా ఉండాలని అందరికీ న్యాయం




చేస్తానని ఎవరు అధైర్యపడవద్దని తన కర్తవ్యాన్ని సక్రమంగా నిర్వహిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గం లింగన్న పై దాడి చేసిన వ్యక్తిని అరెస్టు చేయాలి

**ఖానాపూర్ టౌన్ నవంబర్ 25 సూర్య మేజర్ న్యూస్**

సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ నాయకుడు దుర్గం లింగన్న పై దాడి చేసిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి జే రాజు డిమాండ్ చేసినారు. అతను చేస్తున్న అన్యాయాలను, అక్రమాలను ప్రశ్నిస్తున్నందుకే దుర్గం లింగన్న పై దాడి చేసినాడని అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతమైతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించినారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.వెంకటనారాయణ, సునారికారి రాజేష్, గూట్ల ప్రసాద్, కందుల రాజేష్, మాన్క శ్రీనివాస్, గోనే స్వామి, ఆడెపు గణేష్, మల్లక్క, ఉన్నారు.

### ఓజేటి ప్రోగ్రాం ను అకస్మాత్తుగా
## తనిఖీ చేసిన డిఐఈఓ పరుశురాం

**ఖానాపూర్ టౌన్ నవంబర్ 25 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ఆన్ జాబ్ ట్రైనింగ్ కార్యక్రమం ను నిర్మల్ జిల్లా మాధ్యమిక విద్యాధికారి జాదావ్ పరుశురాం ఆకస్మికంగా తనిఖీ చేసినారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒకేషనల్ విద్యార్థి ప్రతిరోజు క్రమం తప్పకుండా ఆన్ జాబ్ ట్రైనింగ్ కు హాజరుకావాలని అన్నారు. ట్రైనింగ్ చేసిన వారికి మంచి ఉద్యోగ అవకాశాలు ఉంటాయని అన్నారు. విద్యార్థులతో కొంతసేపు ముచ్చటించారు. ఆయన అడిగిన ప్రశ్నలకు విద్యార్థులు సరైన సమాధానాలు చెప్పడంతో సంతృప్తి వ్యక్తం చేసినారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆనందం, అధ్యాపకులు నాగరాజు, రఘువీర్, బాపు, జాకబ్, సుభాష్ తదితరులు ఉన్నారు.

### హనుమాన్ చాలీసా
## పారాయణంలో చెడ్వాయి గ్రామస్తులు

**పెంచికల్ పేట్, నవంబర్ 25, సూర్యా మేజర్ న్యూస్:**

చెడ్వాయి గ్రామంలోనీ వెంకటేశ్వర ఆలయంలో ప్రతి మంగళవారం భక్తిపూర్వకంగా హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహిస్తున్నారు. ఈ



కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని, శ్రీ ఆంజనేయ స్వామిని ఆరాధించారు. పారాయణ సమయంలో భక్తులు భజనలతో ఆలయ ప్రాంగణాన్ని మార్మోగించారు. గ్రామ పెద్దలు యువత సమిష్టిగా నిర్వహించిన ఈ కార్యక్రమం భక్తి, ఐక్యతకు నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తుందని వారు తెలిపారు.

## నేడే మల్లన్న జాతర

**సోన్, నవంబర్ 25 సూర్య మేజర్ న్యూస్:**



మండలంలోని న్యూ బొప్పారం గ్రామంలో మల్లన్న జాతర నిర్వహిస్తున్నట్లు యాదవ సంఘం సభ్యులు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ యాదవ సంఘ సభ్యులు మహిళలు పవిత్ర గోదావరి నదిలో పుణ్య స్నానాలు ఆచరించారు. గోదావరి జలాలను ( గంగ నీళ్లను) తీసుకువచ్చి మల్లన్నకు అభిషేకించినట్లు తెలిపారు. ఆలయంలో ఉదయం పూజతో పాటు కళ్యాణం, నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం ఉంటుందని యాదవ సంఘ సభ్యులు తెలిపారు.

## మహిళల అభివృద్ధి - సమాజ అభివృద్ధి
### -జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**లక్షెట్టిపేట, నవంబర్ 25, సూర్య మేజర్ న్యూస్ :**

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే సమాజం అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వడ్డీ లేని రుణాల పంపిణీ పథకంలో భాగంగా మంగళవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం వద్ద



ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాష్, మండలాల తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో కలిసి లబ్ధిదారులకు వడ్డీ లేని రుణాల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల అభివృద్ధి లక్ష్యంగా అనేక పథకాలను అమలు చేస్తుందని, ఇందులో భాగంగా మహిళల ఆర్థిక అభివృద్ధికి వడ్డీ లేని రుణాలను అందిస్తుందని తెలిపారు. మహిళలకు అధిక ప్రాధాన్యతనిస్తూ ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళను కుటుంబ పెద్దగా గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా కోళ్ళ పెంపకం, డైరీ ఫార్మ్, క్యాంటీన్ ఇతర




వ్యాపార రంగాలలో మహిళలను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో స్వయం సహాయక సంఘాలను భాగస్వామ్యం చేయడం జరిగిందని, మందమర్రి మండలంలో పెట్రోల్ బంక్ ఏర్పాటుతో పాటు మిగతా ప్రాంతాలలో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, దండేపల్లి మండలంలో మహిళల నిర్వహణలో సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని, మంచిర్యాల నియోజకవర్గ పరిధిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఐకెపి ఆధ్వర్యంలో మహిళలకు కేటాయించడం జరిగిందని తెలిపారు. అనంతరం మంచిర్యాల నియోజకవర్గంలోని 1 వేయి 618 స్వయం సహాయక సంఘాలకు 1 కోటి 43 లక్షల 61 వేల రూపాయల వడ్డీ లేని రుణాల పంపిణీ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, మహిళా సమాఖ్య ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, మహిళలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరల పంపిణీ

**లక్షెట్టిపేట, నవంబర్ 25, సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని అంకతిపల్లిలో మంగళవారం ఇందిరమ్మ చీరలను మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఆదేశాల మేరకు గ్రామంలోని మహిళలకు ఇందిరమ్మ చీరలను అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందన్నారు. మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, ప్రతీ ఇంటికి 200



యూనిట్ల ఉచిత కరెంటు ఇస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని కొనియాడారు. ప్రతి పేదవాడు సన్నబియ్యం తినాలని ఆలోచనతో రేషన్ కార్డు ఉన్న ప్రతీ ఒక్కరికి ఉచిత సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కోటి మంది మహిళలు కోటీశ్వరులు చేయాలని సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నడూ లేని విధంగా వడ్డీ లేని రుణాలు అందిస్తుందన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని మహిళలను కోరారు. ఈ కార్యక్రమం లో లక్షెట్టిపేట మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గణవేణి పోచకుమార్, అంకతిపల్లి గ్రామ అధ్యక్షులు అరిగేల చందు, లింగంపల్లి వెంకటేష్, మోదల శ్రీను, అరిగేల భూమయ్య, చిన్నయ్య, మహేష్, మహిళా సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com



## సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆడే గజేందర్

**నేరడిగొండ నవంబర్ 25 సూర్య మేజర్ న్యూస్.**

మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం సీఎం సహాయ నిధి చెక్కులను బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆడే గజేందర్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. బీంపూర్ మండలంలోని మండలంలోని పిప్పల్ కోటి గ్రామానికి చెందిన బురుగుల శ్రీకాంత్ కు రూ, 107500 లు అలాగే బూతు మండలానికి చెందిన వేముల సంధ్యారాణికి రూ, 60,000 లు గుడిహత్నూర్ మండలంలోని డోంగర్గవ్ గ్రామానికి చెందిన దశరథ్ కు రూ,



60,000 లు మండలంలోని కుప్టి గ్రామానికి చెందిన గ్రామానికి చెందిన పుష్పలకు రూ, 40000 లు, వాగ్దారి గ్రామానికి చెందిన చౌహన్ బిక్కు కు రూ, 20,000 లు వాంకిడి గ్రామానికి చెందిన పిర్దోస్ బేగం కు రూ, 40,000 లు ఇచ్చోడ మండలంలోని మల్యాల కు చెందిన భూతి రుచితకు రూ, 10500 ల మంజూరైన సీఎం సహయ నిది చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆడే వసంతరావు, కుమారి పిఎసిఎస్ చైర్మన్ మందుల రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎలేటి రాజశేఖర్ రెడ్డి, శ్రీ రామోజీ, నారాయణ, మురళి గౌడ్,మాధవ్, ససాని మారుతి, కుర్మే మహేందర్, భోజన్న నాగేందర్ అశోక్,షేక్ అలీ,ఎండి సద్దాం, తదితరులు ఉన్నారు.

## ముస్లిం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేస్తా ఆడే గజేందర్

**నేరడిగొండ నవంబర్ 25 సూర్య మేజర్ న్యూస్.**

మండలంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ ని బజార్ హత్నూర్ మండలం ముస్లిం సంఘ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. పలు సమస్యలను గజేందర్ దృష్టికి తీసుకెళ్లారు. ముస్లిం కమిటీ హాల్ నిర్మాణానికి



ఐదు లక్షల నిధులు మంజూరు ఈద్గా వద్ద బోర్ మంజూరుకు కృషి చేయిస్తానని ముస్లిం సంఘ సభ్యులకు ఆడే గజేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బజార్ హత్నూర్ మండల జమా మసీద్ అధ్యక్షుడు షేక్ మజార్, ముస్లిం పెద్దలు సయ్యద్ యూసుఫ్, సయ్యద్ కలీం,షేక్ అబ్దుల్, సహిద్,షేక్ ఇర్ఫాన్, అబ్దుల్,షేక్ మహ్మద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ సాదిక్, ఎండి సద్దాం,సయ్యద్,సల్మాన్, తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ మర్యాదపూర్వకంగా కలిసిన ఖానాపూర్ నాయకులు

**ఖానాపూర్ రూరల్ నవంబర్ 25, సూర్య మేజర్ న్యూస్**

ఉట్నూర్ క్యాంప్ కార్యాలయంలో మాజీ జడ్పీ కో ఆప్షన్ సభ్యులు యూసుఫ్



అహ్మద్ ఖాన్ వారితో ఖానాపూర్ నాయకులు శాలువా కప్పి పూలదండలు వేసి స్వీట్ తినిపించి వేడమా బొజ్జు పటేల్ ఏఐసిసి ద్వారా నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్ష పదవి ఇచ్చినందున శుభాకాంక్షలు తెలపడం జరిగింది. యూసుఫ్ అహ్మద్ ఖాన్ తో ఖానాపూర్ పట్టణ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ కడార్ల గంగ నర్సయ్య, సీనియర్ నాయకులు మడిగెల గంగాధర్, మాదిరే సత్యనారాయణ నేరల సత్యనారాయణ, నేత శ్యామ్ ఖానాపూర్ పట్టణ మైనార్టీ అధ్యక్షులు శౌకత్ పాషా కౌన్సిల్యూత్ యూత్ కాంగ్రెస్ రాహిల్ పట్టణ మైనార్టీ యూత్ ఆమెర్ నాయకులు ముషీర్ తదితరులు పాల్గొన్నారు.

## వరి కొయ్యలను కాల్చొద్దు - కలియదున్నాలి

### - మండల ఏవో వినోద్ కుమార్

**సోన్, నవంబర్ 25 సూర్యా మేజర్ న్యూస్:**

మండల కేంద్రంలోని రైతు వరి క్షేత్రంలో కాల్చిన వరి కొయ్యల పంట పొలాలను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి జి వినోద్ కుమార్. ఈ సందర్భంగా మాట్లాడుతూ వరి కొయ్యలను కాల్చడం వల్ల నేల సారం



దెబ్బతినడమే కాకుండా, పర్యావరణ కాలుష్యం ఏర్పడుతుందని తెలిపారు. దీని వలన నెలల్లో సేంద్రియ. కార్బనం తగ్గిపోవటం, ఎరువులను మొక్కలు తీసుకోలేవని పేర్కొన్నారు. వ్యర్థాలను డికంపోజర్ వాడుకొని కొయ్యలని కుళ్ళింప చేసుకోవచ్చుని లేదా సింగల్ సూపర్ పాస్ఫేట్ నెలల్లో కలిపి కలియదున్నినచో సేంద్రియ కార్బనం పెరిగి, అధిక దిగుబడులు సాధించవచ్చునని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమం లో ఏఈఓ జాదవ్ ఉమా మహేశ్వరి రైతులు దేవేందర్, కాంతయ్య పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

**పెంచికల పేట్, నవంబర్ 25,సూర్యా మేజర్ న్యూస్ :**

పెంచికల్ పేట్ మండలం లో మంగళవారం రోజు ఐకెపి ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఏపీఎం అశోక్ తెలిపారు. వారు మాట్లాడుతూ పెంచికల్ పేట్ మండలంకు మొత్తం 3600 ఇందిరా మహిళా శక్తి చీరలు వచ్చాయని వాటినీ మహిళలకు




ఐకెపి సిబ్బంది ఆధ్వర్యంలో చీరలను గ్రామపంచాయితీలో సమైక్య సంఘ సభ్యులకు ఫోటో నమూనాతో చీరలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు. ఐకెపి ప్రతినిధులు భవిష్యత్తులో కూడా ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో సీసీ లు,సిఏ లు మహిళలు మరియు ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.

## రాములు మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలి

### - ముంజం ఆనంద్ కుమార్

**కాగజ్నగర్,నవంబర్ 25, సూర్య మేజర్ న్యూస్ :**

కాగజ్‌నగర్ మండలం చింతగూడ గ్రామానికి చెందిన టిప్పర్ డ్రైవర్ కొట్రంగి రాములు టిప్పర్ లో ఉన్న కంకర అన్లోడ్ చేస్తుండగా విద్యుత్తు శాక్ కు గురి అయి గత రాత్రి మృతి చెందగా మృతికి బాధ్యులైన విద్యుత్ శాఖ, ఆర్ అండ్ బి అధికారులతో పాటు అక్రమంగా కంకర నిల్వ చేస్తున్న ఇటుక



బట్టీ యాజమానిపై చర్యలు తీసుకోవాలి. ఆర్ అండ్ బి రహదారికి అతి సమీపంలో గత కొన్నేళ్ల నుండి కంకర నిల్వ చేసి తిరిగి అమ్ముకుంటూ అక్రమంగా సొమ్ము చేసుకుంటున్న ఆ ఇటుక బట్టి యజమాని తీరు పట్ల అధికారులు ఎందుకు మౌనం పాటించారు. ఆ ఇటుక బట్టీ వద్ద అక్రమంగా నిల్వ చేస్తున్న కంకర కుప్పలకు అతి తక్కువ ఎత్తు నుండి 11కెవి విద్యుత్ వైరు వెళు తున్నా ట్రాన్స్ కో అధికారులు ఎందుకు ఆ యాజమానిని హెచ్చరించలేదు. వారం రోజుల క్రితం ఇదే స్థలంలో ఇదే టిప్పర్, ఇదే డ్రైవర్ విద్యుత్ షాక్ కు గురై తృటిలో తప్పించుకున్నాడు. అయినా ఆ యాజమాని జాగ్రత్తలు పాటించలేదు. ట్రాన్స్ కో అధికారులు యాజమానిపై అపుడే ఎందుకు చర్యలు తీసుకోలేదు. కాబట్టి రాములు మృతికి యాజమానితో పాటు ట్రాన్స్ కో, ఆర్ అండ్ బి అధికారులు అందరూ బాధ్యత వహించాల్సిందే. మృతుని కుటుంబానికి రూ. 50 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని కోరిన సిపి(ఎం) పార్టీ సిర్పూర్ నియోజకవర్గ ఇన్చార్జి ముంజం ఆనంద్ కుమార్ అన్నారు.

## అక్రమ కట్టడాల కూల్చివేత

**ఆసిఫాబాద్ సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లా కేంద్రంలోని పాత అటవీశాఖ చెక్ పోస్ట్ ఎదురుగా గల కాలనీలో అనుమతులు లేకుండా బీడీపీపీ భూములలో నిర్మించారంటూ 2 ఇండ్లకు సంబంధించి జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులు డోజర్ సహాయంతో ప్రహరీలను కూల్చివేసి అనుమతులు లేవంటూ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. కూల్చివేతలలో టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులు ఆర్డీవో లోకేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ గజానంద్, తాసిల్దార్ రియాజ్ అలీ, టిపిఓ యశ్వంత్ కుమార్ లు



పాల్గొనగా స్థానిక సీఐ బాలాజీ వరప్రసాద్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. గతంలో అక్రమ నిర్మాణాలకు సంబంధించి ఇచ్చిన నోటీసులకు స్పందించకపోవడంతో కూల్చివేసినట్లు ఒక అధికారి వెల్లడించారు. ఇదే నెలలో ఇంటి వాస్తు పూర్తి చేసిన తమకు అధికారుల తీరు విస్మయానికి గురి చేసిందని బాధితులు వాపోయారు. అదే రహదారిలో ఉన్న మిగతా నిర్మాణాలను వదిలివేయడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. జిల్లా కేంద్రంలో మిగతా అక్రమ నిర్మాణాలను కూడా కూల్చివేయాలంటూ ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు తమ ఉనికిని కాపాడుకోవడానికి ఇటువంటి పనులు చేస్తున్నారా లేదా నిజంగానే అక్రమ నిర్మాణాలు కూల్చివేస్తారా అని ప్రశ్న సాధారణ ప్రజల్లో నెలకొంది. దీనికి సమాధానం కాలమే చెబుతుంది.

## ఏరియాలో పర్యటించిన చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్

**రామకృష్ణాపూర్, నవంబర్ 25, సూర్య మేజర్ న్యూస్**

మందమర్రి ఏరియాలో మంగళవారం ఈడి (కోల్ మూమెంట్) చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్, బి.వెంకన్న ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ తో కలిసి పర్యటించారు. ముందుగా మందమర్రి జి.ఎం కార్యాలయంలో ఏరియాలోని అన్ని విభాగాల హెచ్ఓడీలతో సమావేశం నిర్వహించారు, ఏరియా స్థితిగతులపై చర్చించారు, అనంతరం కే.కే ఓ.సి వ్యూ పాయింట్





నుంచి పని స్థలాలు పరిశీలించారు. అనంతరం కేకే-01 సైడింగ్ పనుల పురోగతి, గనిలోని వివిధ పని ప్రదేశాలను పరిశీలించి ఉత్పత్తి ఉత్పాదకత రవాణా వ్యవస్థ భద్రత చర్యలు తదితర అంశాలపై సంబంధిత అధికారులకు పలు సూచనలు మార్గదర్శకాలు అందించారు. అనంతరం శాంతి ఖని గనిని సందర్శించి వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు, గనిలోకి దిగి పని ప్రదేశాలను పరిశీలించారు. అనంతరం రామకృష్ణాపూర్ సిహెచ్ పి ని సందర్శించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జిఎం లలితేంద్రప్రసాద్, డిజిఎం పర్సనల్ అశోక్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఏరియా ఇంజనీర్ ఈ%డ% ఎం బాలాజీ భగవతి జ, సివిల్ ఎస్ఈ రాము, ఎస్ఈ శ్రీధర్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఎంపీ వంశీకృష్ణకు ప్రోటోకాల్ ఎందుకు పాటించడంలేదు

### - కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

**మందమర్రి, నవంబర్ 25, సూర్య మేజర్ న్యూస్.**

రాష్ట్ర ప్రభుత్వం అధికారంగా నిర్వహించే ప్రభుత్వ కార్యక్రమాలలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పట్ల ప్రోటోకాల్ ను పారదర్శకంగా పాటించకుండా పెద్దపల్లి జిల్లా అధికార యంత్రాంగం విస్మరిస్తుందని పట్టణ కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ బి1 ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సొత్తుకు సుదర్శన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పైడి మల్ల నర్సింగ్ లు మాట్లాడుతూ కాళేశ్వరం పుష్కరాలు, మంచిర్యాల జరిగిన ప్రభుత్వ కార్యక్రమాలు, రామగుండం ఈఎస్ఐ ఆసుపత్రి స్థల పరిశీలనకు వచ్చిన సమయంలో కూడా ఎంపీ గడ్డం వంశీకృష్ణ కి ప్రోటోకాల్ పాటించకుండా ప్రభుత్వ యంత్రాంగం అవమానించడం సిగ్గుచేటని మండిపడ్డారు. పార్లమెంట్ నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతున్న ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ఎంపీ వంశీకృష్ణ పేరును చేర్చకుండా ప్రోటోకాల్ పాటించకూడదని ఎవరు చెప్పారో అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎంపీ వంశీకృష్ణ కు పెద్దపల్లి పార్లమెంట్ లో జరుగుతున్న అన్యాయం పై సీఎం రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ కి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్ర రాజు, ఏడుకొల పవన్, ఇసాక్, రాజ్ కుమార్, రాయబారపు కిరణ్, చిప్పకుర్తి శశిధర్, జావిద్ ఖాన్, ముదారపు శేఖర్, విజయ్, ఖలీల్, మహంత్ రవి, మాసు సంతోష్, మాయా తిరుపతి, పోలు సంపత్, చోటు, సతీష్, యాసిన్, సుధాకర్, మల్లేష్, కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com
మంగళవారం 25 నవంబర్ 2025

## మహిళ సంఘాలకి వడ్డీ లేని రుణాల పంపిణి

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ వడ్డీలేని రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆదిలాబాద్ రూరల్ ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీలేని రుణాల పంపిణీ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్‌లతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహిళలను వ్యాపారాల వైపు దారితీసి కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు అందిస్తున్నదని తెలిపారు. జిల్లాకు కేటాయించిన 3.03 కోట్లు విలువైన రుణాలకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. రుణాలను వ్యక్తిగత అవసరాల కోసం కాకుండా



వ్యాపారం కోసం వినియోగించాలని సంఘాలకు సూచించారు. స్వయం సహాయ సంఘాలని దత్తత తీసుకుని వ్యాపారాభివృద్ధికి మార్గనిర్దేశం చేస్తానని ఆయన పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ శ్యామలాదేవి మాట్లాడుతూ, కుటుంబం, సమాజం అభివృద్ధి మహిళ ఆర్థిక స్థితిపై ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. ఎస్ ఏచ్ జి మహిళలు బస్సులు, పెట్రోల్ పంపులు వంటి రంగాల్లో కూడా యజమానులు అయ్యే అవకాశాలను రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని తెలిపారు.మహిళలు ప్రతి రంగంలో రాణించాలని, పొదుపు అలవాటు పెంపొందించుకోవాలని అదనపు కలెక్టర్ రాజేశ్వర్ సూచించారు.అనంతరం ఎమ్మెల్యే, అధికారులు కలిసి 3.03 కోట్ల విలువైన వడ్డీ లేని రుణాల చెక్కులను మహిళా సంఘాలకు అందజేశారు ఈ కార్యక్రమంలో డిఆర్డీఓ రవీందర్, ఎంపీడీవో వంశీ కృష్ణ, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 42% బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తామని ఆశ పెట్టడం సరికాదు
### బీసీ సంఘాల నాయకులు

**జన్నారం, నవంబర్ 25, సూర్య మేజర్ న్యూస్**

42% రిజర్వేషన్లు బీసీలకు కల్పిస్తామని ప్రకటించి రాష్ట్రంలోని బీసీ కులాల వారిని ఆశ పెట్టి, అధికారంలోకి వచ్చి తూతూ మంత్రంగా కార్యక్రమాలను చేపడుతూ, చివరికి స్థానిక సంస్థలైన పంచాయతీ ఎన్నికలలో పాత పద్ధతిలో ఎన్నికలు నిర్వహించడానికి సిద్ధపడుతుందని, ఇది సరైన పద్ధతి కాదని బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం కరీంనగర్ జోన్ కన్వీనర్ కాసెట్టి లక్ష్మణ్ అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ దేశమంతట రోల్ మోడల్ తెలంగాణ బీసీ రిజర్వేషన్లు అనుకుంటూ ఉపదేశాలిస్తు, ఇప్పుడు రాష్ట్రంలో ఆ రిజర్వేషన్లు దక్కకుండా పోయాయని వాపోయారు. గతంలో జరిగిన వర్షాకాల పార్లమెంటు సమావేశంలో బీసీ రిజర్వేషన్ల విషయంలో బిల్లు పెట్టకుండా పార్లమెంటులో ప్రతిపాదించకుండా ఉపన్యాసించకుండా కాలయాపనలు చేసిన రాహుల్ గాంధీ ఇప్పుడు నోరు తిరగడమే మానేశారని, ఇక తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా అగ్రకులస్తుడై ఉండి



ప్రజలకు నమ్మకం కలగడానికి కొంత ప్రయత్నం చేసి మానుకున్నారు. ఇలాంటి కల్లబొల్లి మాటలు చెప్పి ప్రజలను మోసం చేయడం ఇప్పటికైనా మానుకోవాలని హితవు పలికారు. ఈ విలేకరుల సమావేశంలో బిసి కులాల ఉద్యమ పోరాట సంఘం కన్వీనర్ కోడూరి చంద్రయ్య, మాజీ ఎంపిటిసి కొంతం శంకరయ్య, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కో కన్వీనర్ కడార్ల నరసయ్య, తపాల్పూర్ మాజీ సర్పంచ్ నైనాల తిరుపతి, జన్నారం మండలం బీసీ సంఘం అధ్యక్షుడు గూడ అశోక్, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు గోపి సత్యనారాయణ, పూసల సంఘం మండల మాజీ అధ్యక్షుడు గుడ్ల రాజన్న, ఖానాపూర్ నియోజకవర్గం కో కన్వీనర్ ఆంధ్ర పురుషోత్తం, మామిడి జగన్, అంబటి పెల్లి శ్రీనివాస్, కొప్పు రవి, గుంటుకు శేఖర్, ఉప్పు సత్యనారాయణ, ఆకుల సత్యం, భారతపు చందు, అప్పాల జలపతి, చెట్పల్లి కృష్ణ, చెట్ పెల్లి రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

## అవస్తవాలు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హాది

**సారంగాపూర్,నవంబర్ 25,సూర్య మేజర్ న్యూస్**

బిజెపి పార్టీ నాయకులు అవాస్తవాలు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మండల మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హది అన్నారు.తమ పార్టీకి చెందిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆత్రం నాగరావు తమ పార్టీలోనే కొనసాగుతున్నాడని, మంగళవారం రోజు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆత్రం నాగరావు మాట్లాడుతూ గ్రామస్తుల పని నిమిత్తం సోమవారం రోజు ఎమ్మెల్యేను కలిసేందుకువెళ్లగా బలవంతంగా బిజెపి పార్టీ కార్యకర్తలు బిజెపి పార్టీ కండువా కప్పి పార్టీ మారినట్లుగా తప్పుడు ప్రచారం సృష్టించారని, నేను పార్టీ మారలేదని,కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతానని ఆయన అన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కొత్త కాపు పోత రెడ్డి, సాదప్రశాంత్ తదితరులు ఉన్నారు.



# రిజర్వేషన్ల పేరుతో బీసీలను మోసం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

## కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మ దహనం

**మందమర్రి, నవంబర్ 25, సూర్య మేజర్ న్యూస్**

బీసీ రిజర్వేషన్ల పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసి లతో పెద్ద డ్రామా ఆడుతున్నారని మందమర్రి పట్టణ బీసీ సంక్షేమ సంఘం నాయకులు మండిపడ్డారు. బీసీ రిజర్వేషన్లపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిరసనగా జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిరసనలు ఉధృతం చెయ్యాలని సంఘం జిల్లా అధ్యక్షుడు ఉదారి చంద్రమోహన్ గౌడ్ ఆదేశాల మేరకు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ముందర మంగళవారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు సకినాల శంకర్, మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి నేరెళ్ల వెంకటేష్ లు



మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి తెలంగాణ ప్రజలను మభ్యపెట్టి మోసం చేస్తున్నాయని, బీసీలపై ఎలాంటి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ ద్రోహం చేసిందని ఆరోపించారు. కేవలం కాంగ్రెస్ పార్టీ వ్యవహరించిన మోసపూరిత విధానాలతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ దక్కకుండా పోయిందన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ బూటకం అని, డిక్లరేషన్ పేరుతో బీసీలను మభ్యపెట్టారని చూశారని.. కానీ బీసీలు వాస్తవాలను తెలుసుకున్నారని చెప్పారు. నాటి నుండి నేటి వరకు బీసీలకు అన్యాయం జరుగుతూనే ఉందని, రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు నిలబెట్టుకోలేకపోతుందని, కేంద్ర ప్రభుత్వం కుంటి సాకులు చెబుతూ బీసీలకు అన్యాయం చేస్తున్నాయని దుయ్యబట్టారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలని, బీసీలకు వ్యతిరేకంగా ఇచ్చిన జీవో 46ను వెంటనే రద్దు చేయాలని, జరగబోయే స్థానిక ఎన్నికలలో బీసీలకు తగిన స్థానాలు కల్పించాలని, చట్ట సభల్లో రాజ్యాంగ సవరణ జరిగే వరకు ఉద్యమం తీవ్ర తరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం పట్టణ అధ్యక్షుడు గంగరాజుల రామచందర్, ముఖ్య సలహాదారుడు రామసాని శేఖర్, వర్కింగ్ ప్రెసిడెంట్ పేరు వేణుగోపాలరావు, ఎగ్జిక్యూటివ్ వర్కింగ్ ప్రెసిడెంట్ గట్ల సారంగపాణి, వైస్ ప్రెసిడెంట్ దేవులపల్లి ప్రభాకర్, పారుపల్లి



శివరామకృష్ణ, సాగర్, ఏదులాపురం రాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు జమాల్పురి నర్సోజి, మునిశెట్టి సత్యనారాయణ, మాదగోని శంకర్, పోలు కుమారస్వామి, చింతల రమేష్, మహేందర్, ఎండి హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

### కేంద్ర ప్రభుత్వం కొత్తగా రూపొందించిన
## 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలి
### ఐఎన్టీయూసీ పట్టణ అధ్యక్షుడు రంజిత్ గౌడ్

**మందమర్రి, నవంబర్ 25, సూర్య మేజర్ న్యూస్.**

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఐఎన్టీయూసీ మందమర్రి పట్టణ అధ్యక్షులు వడ్లకొండ రంజిత్ గౌడ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి జనక్ ప్రసాద్, ఐఎన్టీయూసీ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రాంశెట్టి నరేందర్ ఆదేశానుసారం స్థానిక యాపల్ ప్రాంతంలో కాంట్రాక్టు కార్మికులతో కలిసి ఆయన నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రంజిత్ గౌడ్ మాట్లాడుతూ పాత 29 కార్మిక చట్టాలను కుదించి నాలుగు కోడ్‌లుగా మార్చడంతో కార్మికుల ప్రయోజనాలకు, ఉద్యోగ భద్రతకు విరుద్ధంగా ఉన్నాయని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కార్మికులకు ఎంతో రక్షణగా, ధీమాగా ఉన్న 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా కుదించి కార్మికుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం ఆటలాడుతుందని, ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానం, గ్రాట్యుటీ హక్కు బోనస్ హక్కు



ఉద్యోగ భద్రత హక్కు పీఎఫ్, ఈఎస్ఐ తదితర హక్కులను హరించేలా ప్రస్తుత చట్టాలను రూపొందించారని, ఈ చట్టాల వలన కార్మికుల హక్కులు, భద్రత, పెన్షన్, పని గంటలు, వేతనాలు తదితరాల్లో కార్మిక హక్కుల్లో కోతలు ఉన్నాయని, కార్మికుల శ్రమ దోపిడీ జరగటమే కాక, కార్మిక సంఘాలు కూడా నిర్వీర్యమైపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో కేంద్ర కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎన్నో పరిశ్రమలను జాతీయం చేసి కోట్లాది ప్రభుత్వ ఉద్యోగాలను సృష్టిస్తే, ప్రస్తుత మోడీ ప్రభుత్వం దేశ సంపదను ఆధాని అంబానీలకు కట్టబెట్టడానికి చేస్తున్న ప్రయత్నంలోనే భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నదని ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశ ప్రధాని మోడీని కలసి వెంటనే ఈ 4 కార్మిక కోడ్లను రద్దు చేయని పక్షంలో ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి సంజీవరెడ్డి మార్గదర్శకత్వంలో, ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ బి జనక్ ప్రసాద్ నాయకత్వంలో దేశ వ్యాప్త ఉద్యమానికి ఐఎన్టీయూసీ సిద్ధంగా ఉన్నదని హెచ్చరించారు. కార్మిక లోకమంతా ఐక్యమత్యంతో కలిసికట్టుగా ఉండి మోడీ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించాలని రంజిత్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తిప్పని శ్రీనివాస్, సట్ల మహేందర్ కోడిపుంజుల రాకేష్ , గోలేటి రాజు, కలీల్, కాంటాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

## బాలికల క్రీడా ప్రతిభ వెలుగులోకి తెచ్చే అద్భుత వేదిక
### జిల్లా అధికారులు

**కాగజ్నగర్, నవంబర్ 25, సూర్య మేజర్ న్యూస్**

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఖేలో ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించనున్న అస్మిత అథ్లెటిక్స్ లీగ్స్ పోస్టర్‌ను జిల్లా పిఎంఆర్‌సిఏ సిఎంఓ పూర్కా ఉదవ్, జిల్లా క్రీడాధికారులు మడావి శేఖు, జీవరత్నం, ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింబారావ్, జంగు, మాజీ జిల్లా క్రీడాధికారి బండ మీనారెడ్డి చేతుల మీదుగా మంగళవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా టీ ఎస్ టీడబ్ల్యూ టీయూ జిల్లా అధ్యక్షుడు రాథోడ్ రవీందర్, అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గుండం లక్ష్మణ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 300 జిల్లాల్లో జరుగుతున్న ఈ ప్రతిష్టాత్మక లీగ్‌లో, నవంబర్



28న కొమరం భీం జిల్లాలో పోటీలు జరగనున్నట్లు తెలిపారు.14, 16 ఏళ్ల బాలికలకు మాత్రమే అవకాశం ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న 14 మరియు 16 ఏళ్ల బాలికలకు ఈ పోటీలు గొప్ప అవకాశమని అధికారులు పేర్కొన్నారు. ప్రతిభావంతులైన విద్యార్థులను జాతీయస్థాయి శిబిరాలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. అథ్లెటిక్స్ ఫెడరేషన్ నుండి ఇద్దరు ప్రొఫెషనల్ కోచ్‌లు కూడా పాల్గొంటారని వివరించారు. క్రీడల్లో కెరీర్ సాధించాలనుకున్న బాలికలకు ఇది గొప్ప దారిదీపం అని అధికారులు అభిప్రాయపడ్డారు. జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు భిక్కు, వినోద్, సంగీత, విద్యాసాగర్, అరవింద్ మరియు ఇతరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపిక

**రామకృష్ణాపూర్, నవంబర్ 25, సూర్య మేజర్ న్యూస్**

రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన సల్ల హర్షవర్ధన్ అనే విద్యార్థి రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికయ్యాడు. ఎస్ జీ ఎఫ్ ఆధ్వర్యంలో ఇటీవల ఆర్కేపీ ఠాగూర్ స్టేడియంలో జరిగిన అండర్-17 జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొని మెరుగైన ప్రతిభ కనభరిచాడు. ఈ సందర్భంగా మందమర్రి ఆదర్శ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న హర్షవర్ధను మంగళవారం పాఠశాల ప్రిన్సిపల్ సారా తస్లీమ్, పీడీ చిన్నక్క అభినందించారు.

